# గిరిజనాభివృద్ధి శాఖ

# తెలంగాణ ప్రభుత్వం

# హైదరాబాద్

తేది. 5.9.2018

## పత్రికా ప్రకటన

రాష్ట్రంలో ఖాయిల పడిన పరిశ్రమలను పునరుద్దరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర గిరిజనాభివృద్ధి, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి అజ్మీరా చందూలాల్ పేర్కొన్నారు. నాలుగున్నరేళ్ళుగా మూతపడిన బల్లార్‌పూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (బిల్ట్) పరిశ్రమ పునరుద్దరణకు వివిధ రూపాల్లో దాదాపు రూ.350 కోట్ల రూపాయల చేయుతనిచ్చేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి పేర్కొన్నారు. బుధవారం నాడు సచివాలయంలోని తన ఛాంబర్‌లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖాయిలా పడిన పరిశ్రమలను తెరిపించి అక్కడి కార్మికులను ఆదుకోవాలన్న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు గారి సంకల్పానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఖాయిల పడిన బిల్ట్ పరిశ్రమను తిరిగి తెరిపించేందుకు, సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వమే ముందుకు వచ్చి పలు దఫాలుగా బిల్ట్ యాజమాన్యంతో చర్చలు జరిపిందని మంత్రి తెలిపారు. పరిశ్రమను తెరిచి కార్మికులను ఆదుకోవడానికి అవసరమైన అన్ని సహకారాలను అందిస్తామని ప్రభుత్వం గతంలో కంపెనీ ప్రతినిధులకు హామీ ఇచ్చిందని మంత్రి గుర్తు చేశారు. పరిశ్రమను తెరవడానికి యాజమాన్యం సమర్పించిన ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం చేయుతనిస్తోందని మంత్రి తెలిపారు. పరిశ్రమను పునరుద్దరించడం ద్వారా కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని, కొత్త వారికి ఉద్యోగవకాశాలు కలుగుతాయని ప్రభుత్వం భావిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ముడి సరుకు సరఫరా, విద్యుత్ సరఫరా, బొగ్గు పంపిణీల్లో రాయితీలు, పెట్టుబడి సబ్సిడీలతో పాటు ప్రభుత్వానికి ఇప్పటికే చెల్లించాల్సిన పన్నుల చెల్లింపులపై వాయిదా అవకాశాలు కల్పించడం జరిగిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన భరోసాతో త్వరలోనే పరిశ్రమ పునరుద్దరణ పనులు ప్రారంభమవుతాయని మంత్రి వివరించారు. మూతపడిన పరిశ్రమను పునరుద్దరించేందుకు సహకరించిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, పరిశ్రమల శాఖ మంత్రి కె.టి. రామారావు గారికి ప్రత్యేకంగా దన్యావాదాలు తెలిపారు.